నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1
సోమవారం 10 జులై 2023

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

ముదిరాజ్ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం సంజీవ్ ను రామన్నపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బచ్చ బాలరాజ్, కార్యదర్శి పిట్టల మచ్చగిరి, మత్స్య సహకార సొసైటీ డైరెక్టర్ కందుల శ్రీను, మాజీ అధ్యక్షులు జినుకల అంజయ్య, మాజీ కార్యదర్శి కందుల అంజయ్య, మాజీ ఉపాధ్యక్షులు యాట ఇస్తారి, మాజీ డైరెక్టర్ బచ్చ రాములు, బచ్చ లింగస్వామి, తదితరులున్నారు.

సీఎం కేసీఆర్ దేశానికి ఆదర్శం

నవతెలంగాణ-చింతపల్లి

భారతదేశానికి ఆదర్శం కేసీఆర్ అని మాల మహానాడు మండలాధ్యక్షులు, బీఆర్ఎస్ యువజన నాయకులు గోరటి మహేష్ అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాన్ శీను, రాములు, రమేష్, తదితరులు ఉన్నారు.

పెరిగిన ధరలను నియంత్రించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సుందరయ్య చౌరస్తా వద్ద సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలోని ఈదులగూడెం సుందరయ్య చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. కూరగాయలు గ్యాస్ బండను ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితిలో నెలకొందని వాపోయారు. అన్ని రకాల కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, కనీసం కూరగాయలతో కూడా భోజనం చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బంతా కూరగాయలకే సరిపోవడం లేదని, ఇక కుటుంబ పోషణ ఎలా సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద కూరగాయలను తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులు ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని దళారులు మాత్రం లాభాలు గడుస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కూరగాయలు ధరలు విపరీతంగా పెరిగి ప్రజలపై భారం పడుతుందన్నారు. అదేవిధంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెంచారని, దీనికి పాలకులే కారణమని విమర్శించారు. పెరుగుతున్న ధరలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని చెప్పారు. ధరల పెరుగుదలకు కారణమవుతున్న పాలకులను గద్దె దించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల వస్తువులతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. దళారులను, కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు నూకల జగదీశ్ చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడల పరుశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, ఎండి అంజద్, పాదూరి గోవర్ధన, జగన్ నాయక్, కోడిరెక్కమల్లయ్య, వెంకట రమణరెడ్డి దేవయ్య, కరిమున్నిసా, పాతని శ్రీను, పార్వతి, మంద రాజు, ఫాతిమా, మున్నీ, వెంకటయ్య పాషా, దైదా శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ బడా జూట పార్టీ

- ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

భారతీయ జనతా పార్టీ బడా జూట పార్టీ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం రాజపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రధానమంత్రి మోడీ వస్తున్నారంటూ కొత్తగా ఏమైనా చెప్తారెమోనని ఎదురుచూసిన బీజేపీ నాయకులకు తెలంగాణకు ఏ ఒక్క వరం కూడా ఇవ్వకుండా ఆయన ప్రసంగమంతా బీఆర్ఎస్‌ను విమర్శించే తీరుగా ఉందన్నారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా గానీ, కనీసం పార్టీ నేతలు సగర్వంగా చెప్పుకునే విషయాలు గానీ ఒక్కటంటే ఒక్కటి లేక పోగా నోటికొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు.ప్రధానమంత్రి హోదాలో ఉండి అబద్ధాలు ఆడడం 9 ఏండ్ల కింద ఇచ్చినమాటను ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం, విభజన హామీలల్లో ఒక్కటి కూడా అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.బీజేపీయేతర పార్టీలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చి వేసి తమకు అనుకూల ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకోవడం మీద ఉన్న శ్రద్ధ పరిపాలన పరిపాలన మీద లేకపోవడం సిగ్గుచేటు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిరి రాజిరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, కాకల ఉపేందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్స్ భాస్కర్‌గౌడ్, యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్,వెంకటేశ్వర్‌రెడ్డి, వీరేశం, సిద్ధులు, జస్వంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్న మోడల్ కాలనీ

- 9 ఏండ్లుగా పైసా కేటాయించని ప్రభుత్వం
- రోడ్ల వెంట ఎన్నెస్పీ కాల్వలపై గుడిసెలలో మగ్గుతున్న పేదలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణపరిధిలోని రామస్వామి గట్టు వద్ద 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రూ.142.51 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్‌కాలనీ 80 శాతం పనులు పూర్తయినప్పటికీ మిగిలిన ఇరవై శాతం పనులు అసంపూర్తిగా ఉండటంతో అర్హులైన పేదలకు ఇండ్లు పంపిణీ చేసే అవకాశం లేకుండా పోయింది.ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మోడల్‌కాలనీ నిలిచింది.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 9 ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఒక్క పైసా రూపాయి కూడా ఈ కాలనీ పనులపూర్తిగా కేటాయించకపోవడంతో పనులు అసంపూర్తిగా మిగిలాయి.పట్టణంలోని రోడ్ల వెంట ఎన్నెస్పీ కాలువలపై గుడిసెలు వేసుకొని నివసించే పేదలు ఈ ఇండ్ల నిర్మాణం కోసం 9 ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు.అయినా వారి ఆశలు నెరవేరలేదు.వివిధ సందర్భాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లాకు వచ్చిన మంత్రులకు మంత్రి జగదీశ్‌రెడ్డికి, ఇతర మంత్రులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి, బీఆర్ఎస్‌కు మాయని మచ్చగానే నిలిచిపోయే అవకాశం ఉంది. ఈ ఇండ్లు నిర్మాణం కోసం కర్త,కర్మ, క్రియగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యవహరించి పట్టుదలతో నాటి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ఈ కాలనీ మంజూరు చేయించారు.పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీలు, పేదల విజ్ఞాపనలు ఆయన పరిగణలోకి తీసుకొని మంజూరు చేయించారు.తదుపరి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోవడం రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టిన విషయం విధితమే.దీంతో ఇండ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వ పెద్దలు ఏమాత్రం సహకరించలేదన్న విషయం చర్చగా కొంతకాలం నడిచింది.అయితే ఈ రామస్వామిగట్టు వద్ద మోడల్‌కాలనీలో జి ప్లస్‌వన్ అపార్ట్మెంట్ గృహాల నిర్మాణం కోసం రూ.8 కోట్ల వ్యయంతో 77.31ఎకరాల భూమిని సేకరించారు.185 బ్లాకులలో 2160 ఇండ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు.ఇందుకోసం ప్రభుత్వం నుండి 86 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఇండ్ల నిర్మాణం చేపట్టారు.అదనంగా విద్యుదీకరణ కోసం 21వేలా 84000 రూపాయలు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అంతర్గత డ్రయినేజీ, మెటల్ బీటీ రోడ్ల నిర్మాణం కోసం, తాగునీటి సదుపాయం కోసం మరో రూ.14 కోట్లు మంజూరు చేయించి పనుల నిర్మాణం చేపట్టారు.80 శాత పైగా పనులు పూర్తి చేశారు.అదేవిధంగా ఇండిపెండెంట్ గృహాల నిర్మాణం కోసం 6.81 కోట్ల రూపాయల వ్యయం చేసి 34.10 ఎకరాల భూమిని సేకరించారు ఈ భూమిలో ఇండ్ల నిర్మాణం కోసం 12.33 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు 5.7 కోట్ల రూపాయలు, మెటల్ బీటీ రోడ్ల నిర్మాణం కోసం 4.8 కోట్లు,విద్యుదీకరణకు 81 లక్షల 19000 రూపాయలు, నీటి సదుపాయం కొరకు రూ.67 లక్షలు, హుజూర్‌నగర్ నుండి రెండు కిలోమీటర్ల పైగా దూరంలో ఉన్న ఈ కాలనీ వద్దకు అప్రోచ్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.1.60 కోట్లు, ఎన్నెస్పీ కాలువపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.48 లక్షలు వెచ్చించి పనులు పూర్తి చేశారు. వ్యక్తిగత గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం నుండి లబ్దిదారులకు ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష, ఓసీ, బీసీ, మైనార్టీలకు రూ.80000 మంజూరు చేయించారు.మొత్తం ఈ ప్రాజెక్టుకు రూ.142. 51 కోట్లు మంజూరు చేయించి పనులు పూర్తి చేశారు.ఈ పనులు 100శాతం పూర్తి కాకపోవడంతో లబ్దిదారులకు పంచే అవకాశం లేకుండా పోయింది.హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డికి, ఇతర మంత్రులకు వివిధ సందర్భాలలో ఈ కాలనీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వివిధ రాజకీయ పక్షాలు విజ్ఞాపనపత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.ఇటీవల కాలంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఈ కాలనీ నిర్మాణంపై వస్తున్న వివిధ చర్చలకు తెరదించే విధంగా ప్రభుత్వం నుండి 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.అయితే ఆ పనులకు సంబంధించి టెండర్ పూర్తిగా లేదు.పనులు ప్రారంభం కాలేదు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కాలనీపై దృష్టి టెండర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ఖాదర్ మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖాదర్ అకాలమరణం బీఆర్ఎస్‌కు తీరనిలో లోటని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రానికి చెందిన ఖాదర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం నిర్వహించిన సంతాపసభనుద్దేశించి మాట్లాడారు.ఖాదర్‌బాయి బీఆర్ఎస్‌కు చేసిన సేవలు మరువలేని వన్నారు.అనంతరం వారు ఖాదర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,వాయిస్ చైర్మెన్ మొరిగాడి మాధవివెంకటేశ్, కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు, ఖాదర్ కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న మండల దీక్ష

రాజపేట :రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 334వ రోజుకు చేరింది. ఈ దీక్షకు చల్లూరి చిన్నపోచయ్య, నర్సింహులు, శ్యామలాభాస్కర్, ఎలగందులశ్రీనివాస్, గొలుసులశ్రీనివాస్ ,కటకంనగేష్, కటకంశివ, కటకంప్రశాంత్,గోలికిరణ్, కటకంగణేష్, గణపురంనర్సింహులు, లెల్లెపాటిపాపిరెడ్డి, లెల్లపాటినర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

13న నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

ఆలేరుటౌన్: ఈనెల 13వ తేదీన ఆల్ 20 వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రి, తలసాని. శ్రీనివాస్‌యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్‌చైర్మెన్‌గా పోరెడ్డి శ్రీనివాస్, మిల్లర్స్ నుండి, మోటకొండూరు వైస్‌ఎంపీపీ ఇల్లెందుల . మల్లేశం, ఇమ్మడి రామ్ రెడ్డి, పాశికంటి శ్రీనివాస్, కుండె సంపత్, పత్తి వెంకటేష్,కోరు కొప్పుల కిష్టయ్య, గుంటి శ్రీశైలం, భూషని వెంకటేష్, మరలా నాగరాజు, గొట్టిపర్తి బాలరాజు ,గగులోతు మూతిరామ్, ఎగిడి.అశోకు, ఉప్పలంచి సత్యనారాయణ, గుండ్లగూడెం, సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లుగా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి జిల్లా, మార్కెట్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

- సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయగౌడ్



మర్రిగూడ:గీత కార్మికులు హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వేలాది మంది గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అయితగోని పాపయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు బోడ అంజయ్య, కార్యదర్శి అయితగోని మల్లయ్య, కారింగి నరసింహగౌడ్, బురుకల లక్ష్మయ్యగౌడ్, అయిత గోని అంజయ్యగౌడ్, అయితగోని వెంకటయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు



- 17న జిల్లా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు నిర్వహిస్తున్న దేశవ్యాప్త పోరాటాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, అంబటి సోమన్న, బీఆర్ టీయు జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఆచారి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఆల్ ట్రేడ్ ట్రేడ్ యూనియన్ల జిల్లా స్థాయి సమావేశం స్థానిక ఐఎన్ టీయూసీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా ధారాధత్వం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడానికి తెచ్చిన నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీముల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు ఇవ్వాలని, అసంఘటితరంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

దేశంలో నిరుద్యోగం పేదరికం ఎన్నడూ లేనంతగా పెరిగిందని ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజా పంపిణీ వ్యవస్థను, ఎన్ఆర్ఈజీఎస్ ను మరింత బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేస్తూ ఈ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పే పనిలో బిజీ అయిందని విమర్శించారు. ఈ విధానాలపై దేశవ్యాప్తంగా పోరాట ప్రచార క్యాంపెను కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఇందులో భాగంగా ఈనెల17న ఆల్ ట్రేడ్ యూనియన్ నల్లగొండ జిల్లా సదస్సు నిర్వహించి ఒక పోరాట కార్యచరణ ప్రకటించి గ్రామస్థాయి వరకు ప్రచార క్యాంపెయిన్ చేస్తా మని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి



నవతెలంగాణ-రామన్నపేట

భూముల విలువలు పెరిగి భూములకు రెక్కలొచ్చాయి.... ఒక సెంటు భూమి కూడా దొరకడం కష్టంగా మారింది. ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాకంటే కొన్ని గ్రామాలలో ఒక సెంటు భూమి కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. మరి కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్న అవి భాజాప్త కబ్జాకు గురవుతున్న, అన్యాక్రాంతమవుతున్న కాపాడే వారి లేకుండా పోయారు. ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోవడం ప్రభుత్వ అధికారులు ఎప్పుడూ మానేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాలలో అధికారముంటే అంతా మాదే మేమేం చేసినా మమ్ములను ఎవరు ఏమంటారనే అహంతో ముందుకు సాగుతున్న వైనం కోకొక్కలుగా కనిపిస్తున్నాయి.మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో సర్వేనెంబర్ 630, 631లో ప్రభుత్వ భూమి ఉంది.ఇప్పటికీ చాలా మటుకు అన్యాక్రాంతం అయిపోయింది.ఉన్న కొద్ది భూమిని గ్రామ ప్రజా ప్రతినిధి కబ్జా చేసి, వందల ట్రిప్పుల టిప్పర్లల్లో మట్టి తెచ్చి ఆ భూమిలో పోసి చదును చేసి సాగుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరైనా గ్రామస్తులు ప్రశ్నిస్తే నన్నెవడించేస్తాడు నాటేసీ తీరుతా అని గర్జిస్తున్నట్లు సమాధానం ఇస్తున్నారని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాలకులు, అధికారులు ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను ఆక్రమణల నుండి కాపాడాలని భవిష్యత్ తరాలకు అందించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



సంక్షేమ పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంక్షేమ పథకాల అమలుతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పట్టణ కమిటీ సమావేశం స్థానిక కమలమ్మ జనార్ధన్‌గార్డెన్‌లో ఆదివారం పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు రాబోయే ఎన్నికలలో ఏకతాటి మీద నిలబడి పనిచేయాలని గెలుపుకోసం పని చేయాలన్నారు.ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీనుకెళ్లాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ వస్పూర్ శంకరయ్య, వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్‌గౌడ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ అడేపు బాలస్వామి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతంకృష్ణ, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు,కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, మూర్తల రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్, పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, పత్తి వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, మాజీ సర్పంచులు చింతకింది మురళి, దాసి సంతోష్, మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి రైతు సమన్వయ సామిత్య అధ్యక్షులు కుళ్ల వెంకటేష్,ముదిగొండ శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్, వార్డు అధ్యక్షులు మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు గణేష్, రైతు విభాగం అధ్యక్షుడు జూకంటి ఉప్పలయ్య, మహేందర్,శివమాలు, హేమేందర్,ఎండి.ఫయాజ్, బోడా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం) మండల కో కన్వీనర్ కుర్ర శివనాయక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐసీడీఎఫ్ బడ్జెట్ పెంచాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 పెంచాలని పెన్షన్ ఈఎఫ్ఐ ఉద్యోగం భద్రత కల్పించాలని అన్నారు.

ఉదారతను చాటుకున్న చల్లమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్ శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం విషయం తెలుసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించి వైద్య ఖర్చులు పూర్తిగా తనే ఇస్తానని, మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి, ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి తన ఉదాహరణ చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దినేష్‌రెడ్డికి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి కుమారుడు రేగట్టే దినేష్‌రెడ్డి ప్రథమ వర్థంతి ఆదివారం నార్కట్‌పల్లిలోని శబరీ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి చిత్రపటానికి శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి దినేష్‌రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శేఖర్‌రెడ్డికి నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని బీఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించిన మాజీ ఆప్కార్ సీఐ మందడి శేఖర్‌రెడ్డి సంతాప సభకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ... తన చిన్ననాటి క్లాస్మెట్ మంచి మిత్రుడు మందడి శేఖర్‌రెడ్డిని కోలిపోవడం బాధాకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఉప్పల్‌రెడ్డి, చికిలం మెట్ల అశోక్, పొన్నం లక్ష్మయ్య, మందడి జనార్ధన్‌రెడ్డి, శీల రాజయ్య, వేలుపల్లి శంకరయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, కర్నాటి రాంనరసింహ, మేడిశెట్టి శ్రవణ్, వరకాంతం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రూ.3 లక్షల గంజాయి పట్టివేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం రూ.3 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్డీపీఓ ఎన్. నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సీసా ఉర్దబ్, కిల జగత్ కె, కర్ణ మధుకామి, మాస కోబాసి అను నలుగురు శనివారం సాయంత్రం కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద కేతపల్లి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లారి దిగి పారిపోవుటానికి ప్రయత్నించి పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా ఒరిస్సా రాష్ట్ర పరిసరాల అడవులలో విక్రయించిన గంజాయిని హైదరాబాదులో అమ్మటానికి వెళుతున్నట్లు వెల్లడించారని తెలిపారు. వీరి వద్ద నుండి 15 కేజీల గంజాయిని పట్టుకొని కేతపల్లి తహసిల్దార్ సమక్షంలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శాలిగౌరారం సిఐ రాఘవరావు, కేతపల్లి ఎస్సై బీ. శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



'స్రవంతిరెడ్డిని విమర్శించడం సరికాదు'

నవతెలంగాణ-చండూర్

కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డిని కొందరు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు అద్దూ మించి పాల్వాయిస్ స్రవంతిరెడ్డిని విమర్శించడం సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు ముంచుకొండ సంజయ్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తిరుక్కుంటూ కొందరు కేవలం అధ్యక్ష పదవి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరారని, హద్దు మించి పాల్వాయి స్రవంతి రెడ్డిని విమర్శిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ రావడం సిగ్గుచేటు అన్నారు. ఇతర పార్టీలకు పోకుండా ఒకే పార్టీని నమ్ముకుంటూ డబ్బులకు ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్నామన్నారు. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి నిధులు స్రవంతి అమ్ముకున్నట్లయితే మీరు ప్రమాణానికి సిద్ధమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట అంజయ్య, మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్, పన్నాల లింగయ్య శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నల్లగొండ నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఏచూరి శ్రీనివాస్ స్మారక భవన్ నుండి వివేకానంద విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్‌కుమార్ మాట్లాడారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసే సంఘటన ఎక్కడ జరిగినా అనుక్షణం స్పందిస్తుంది ఏబీవీపీ మాత్రమే అని తెలిపారు. జిల్లాలో ఏచూరి శ్రీను, మన్నెం మల్లారెడ్డి, సూర్యాపేటలో కోతి పాపిరెడ్డి, జక్క రవీందర్ రెడ్డి తోపాటు తెలంగాణలో సుమారు 40 మందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు జాతీయ వాద సిద్ధాంతం కోసం బలయ్యారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుంటూ గత 75 సంవత్సరాలుగా కార్యకర్తలు జాతీయవాద సిద్ధాంతం కొరకు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయేందర్, అనుదీప్, రవి, సుఖేందర్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహిషాసుర మర్దని కనకదుర్గమ్మ, అంకాలమ్మ ముత్యాలమ్మ వార్లకు ఆదివారం గ్రామం ప్రజలు ఘనంగా బోనాల సమర్పించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో బోనం ఎత్తుకొని వాడ వాడకు పండగ వాతావరణంతో ఆలయం వద్దకు వచ్చి బోనం సమర్పించారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



నల్లగొండలో...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇచ్చి పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న నిరువధిక సమ్మెలో భాగంగా నాలుగవ రోజు సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుండి పంచాయతీ సెక్రటరీ దాకా అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించని నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి సమ్మెలో ఉన్న కార్మికులను అధికారులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని చెప్పారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు హమాలీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ కార్మికుల పోరాటానికి ప్రత్యక్షంగా పాల్గొని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఈ సమ్మె శిబిరానికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి, తాపీ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సాగర్ల మల్లయ్య పాల్గొని మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, తెలంగాణ గ్రామ పంచాయతి కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్‌కుమార్, యూనియన్ మండల అధ్యక్షుడు కాశీమల్ల



నకిరేకల్‌లో...

రాములు, ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు వడ్డేపల్లి యాదయ్య, చింతకింది భద్రయ్య, దున్న అనిల్ కుమార్, చింత నాగయ్య, పెరిక రాంబాబు, బక్కతోళ్ళ మల్లయ్య, పెరిక కళావతి, చింత నవనీత, తీగల భాగ్యమ్మ, ముప్పిడి వెంకటయ్య, కొత్తపెల్లి ఎల్లయ్య, నిర్మల, పవన్, వెంకన్న, రాములు, మహేష్, పెరికే అండాలు, మైలపాక భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నకిరేకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శ కొండేటి మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు ఆదివారం విద్యార్థి, యూత్ నాయకులు, నియోజకవర్గ నాయకులతో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న నాలుగు నెలల గడువులోపు సమస్యలు



నార్కట్‌పల్లి లో...

పరిష్కరించాలన్నారు. ఉద్యోగాలు పర్మినెంట్ చేసినా చేయకున్నా, వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ సుంకరబోయిన నరసింహ, నాయకులు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కర్ణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఎండీ.జమీరుద్దీన్, సాల్వేర్ అశోక్, బడుగుల



దామరచర్లలో...

చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల జేఏసీతో చర్చలు జరపాలి
జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ వెంకటయ్య

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా కార్మికుల జేఏసీతో ప్రభుత్వం చర్చ లు జరపాలని జీపీ కార్మికుల జేఏసీ జిల్లా కన్వీనర్ కొండా వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె ఆదివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వం జేఏసీని పిలిచి పరిష్కారానికి మార్గాలు చూడట్లేదని, జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కాకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో జిల్లా నాయకులు, మండల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని



చిట్యాలటౌన్‌లో...

డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వావిళ్ళ మహేష్, జిల్లా కమిటీ సభ్యురాలు మహంకాళి బాలమ్మ, నాయకులు సిరిపంగి యాదయ్య, మర్రి సులోచన, మారెమ్మ ,జనపాల నరసమ్మ, రత్నం కృష్ణమ్మ, రెడపాక నాగమణి, లక్ష్మయ్య యాదయ్య ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : దామరచర్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారంతో నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కౌసల్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద, గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు శ్రీరాములు, కృష్ణారెడ్డి, సైదులు జోలమ్మ మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడేది లేదు'

నవతెలంగాణ-చండూర్

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న నలగొండ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ హెచ్చరించారు. ఆదివారం నాలుగో రోజు సమ్మె చండూరు మండల కేంద్రంలో కొనసాగుతుంది.



చండూర్

సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన మాటలు వెనక్కి తీసుకోవాలని చండూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. శనివారం చండూరులో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తొలగిస్తామని బెదిరించడం అవివేకమని అన్నారు. 2,50,000 జీతం తీసుకుంటున్న ఎమ్మెల్యేకు 8500తో గ్రామపంచాయతీ కార్మికులు ఎలా జీవిస్తారో



నల్లగొండకలెక్టరేట్

తెలుపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే మాటలను వెనక్కి తీసుకోవాలని, పంచాయతి కార్మికులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వానికి వారి సమస్యలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అసహనపు మాటలు కొనసాగితే ఎక్కడ కి వస్తే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయగౌడ్, మున్సిపల్ కత్తుల సైదులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, జానయ్య చంద్రయ్య, మల్లయ్య శ్రీను, సతీష్,బిక్షం, అంజమ్మ నారపాక లక్ష్మమ్మ ఇరిగి లింగమ్మ, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండకలెక్టరేట్ : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న నలగొండ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ హెచ్చరించారు. ఆదివారం నాలుగో రోజు సమ్మె తిప్పర్తిలో కొనసాగుతుంది. సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎమ్మెల్యే చేసిన మాటలు వెనక్కి తీసుకోవాలని తిప్పర్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, మైసయ్య బిక్షం, పరమేష్, జానమ్మ, మరియమ్మ, అంజమ్మ కాసాని సైదులు, కల్పన, శాంతాబాబు, శివ, రాజు, లాలు, పర్షరాములు, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకుపై నిరసనగా త్రిపురారం మండలం కేంద్రంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనకు మద్దతుగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దైద శీను పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సాంబయ్య, సీఐటీయూ కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి, గౌరవ అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షులు దేవోజు సురేష్, అల్లాడి శీను, నాగరాజు, రమేష్, ముత్తమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

నవతెలంగాణ-చండూర్

మునుగోడు ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి, మంత్రులు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, మండల పార్టీ కన్వీనర్ ఎర్రజల్ల లింగయ్య, నాయకులు గంట అంజయ్య, బోడ బిక్షం, తోకల యాదయ్య, అబ్బనగొని అంజయ్య, బొమ్మగాని అనంతరాములు, సాపిడి నరసింహ, సుంకరి ముత్తయ్య, కావలి బిక్షం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షునిగా గంట అంజయ్య

తెలుగుదేశం పార్టీ చండూరు మున్సిపాలిటీ నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. అధ్యక్షులుగా గంట అంజయ్య ఉపాధ్యక్షులుగా అన్నేపర్తి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా తోకల యాదయ్య, అధికార ప్రతినిధిగా నందగిరి కృష్ణయ్య, కోశాధికారిగా చిలుకూరి జగన్నాథం, కార్యనిర్వాహ కార్యదర్శిగా బొమ్మగాని అనంతరాములు, సాయం కనకయ్య, కార్యదర్శులుగా జలా సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా బోడ బిక్షంలను ఎన్నుకున్నారు.



సేవా కార్యక్రమాలు అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజాపయోగ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ మున్సిపాలిటీ చీమలగడ్డ ఆరో వార్డులో శుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్ట్రీట్ బెంచ్‌లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం స్ట్రీట్ బెంచ్‌లను ఏర్పాటు చేసిన యూత్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంబయ్య సుభాష్ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు రక్షణ

- ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూర్

తెలంగాణ ప్రజల రక్షణ కేవలం గులాబీ పార్టీతోనే సాధ్యమని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు కట్ట రమేష్‌తో పాటు 20 కుటుంబాల వారు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన



వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో కట్ట నరసింహ, గంటసాత్విక్, కట్ట గణేష్, బొమ్మరబోయిన వృద్ధి, జిల్లా చంటి, కట్ట సురేష్, కట్ట రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ గుండమల్ల శ్రీనివాసులు, సర్పంచు మెండు ద్రౌపతమ్మ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ఊరు గుండ్ల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు మెండు బ్రహ్మానందరెడ్డి, నాయకులు ఆకారపు రవి, జాల వెంకటేశం, జిల్లా ధనరాజ్, కట్ట సైదులు, ఎస్కే జాంగిర్ పాల్గొన్నారు.

నాంపల్లి సీఐగా నవీన్‌కుమార్

నవతెలంగాణ-మర్రిగూడ



నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా అనంతు నవీన్‌కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నాంపల్లి సీఐగా పని చేసిన విఠల్‌రెడ్డి డీఎస్పీగా పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా మర్రిగూడ ఎస్సై రంగారెడ్డి, పోలీస్ సిబ్బంది సీఐ నవీన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీల నుంచి చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం,



అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. పార్టీలో చేరిన వారిలో బొగురాల యాదయ్య, బోగూరాల జనార్ధన్, పాండుగుల జనార్దన్, బండమీది వెంకన్న, పొల్లగొని సైదులు, కోరిమి సైదులు, గంగాదేవి పాపయ్య, కొత్వాల నాగరాజు, ఆదిరాల చిన్న పుల్ల రావు, ఆదిరాల లింగయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాధ ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ యాదగిరి, పెండం సదానందం, పట్టణ అధ్యక్షుడు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, గ్రామాశాఖ అధ్యక్షుడు చేనగాని జానయ్య బంటు రవి, ఎరుకల శ్రీధర్ పాల్గొన్నారు.

సునీత దేవికి సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన కోట్ల సునీత దేవిని ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో 150 మందితో ఆమెకు ర్యాలీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొల్లి మురళి, భీమనపల్లి సైదులు, హసీనా బేగం, శ్యాంసుందర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనుమంత్ నాయక్, బక్రం, భాగ్యశ్రీ, విజయలక్ష్మి, పట్టేటి అనిత, చందు నాయక్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు సంఘ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు వనమాల రమేష్, మట్టయ్య, దుర్గయ్య, బచ్చలకూరి సునీత, రంగా, నాయకులు పాల్గొన్నారు.

'ప్లాట్ల ఆక్రమణలో అధికార పార్టీ నాయకులు'

నవతెలంగాణ-డిండి

మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో 1999 సంవత్సరంలో నాటి ప్రభుత్వం గ్రామంలో దళితులకు ప్లాట్లు కేటాయించారని, ఈ స్థలంను పేదలకు పంచకుండా ఆ భూమిని అధికార పార్టీ అండదండలతో కొందరు నాయకులు కబ్జా చేస్తున్నారని ప్లాట్ల సాధన సమితి అధ్యక్షులు ఎర్ర వెంకటేష్ అన్నారు. ఆదివారం తమ ప్లాట్లు తమకే ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో తను సర్పంచ్‌గా ఉన్నప్పుడు ప్లాట్ల కోసం పోరాటం చేసి ప్లాట్ల పేపర్స్ సాధించుకున్నట్టు తెలిపారు. ఇప్పుడు ఉన్న గ్రామ



నాయకులు ప్లాట్స్ పేదలకు పంచకుండా ఆ స్థలంలో క్రీడా ప్రాంగణం, గ్రామ పంచాయితీ భవనం, పశువుల దవాఖాన, అంగన్ వాడి భవనం కట్టాలని అధికార పార్టీ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భవనాలు, క్రీడా ప్రాంగణం, ఇవన్నీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామకంఠం భూమిలో వాటిని నిర్మించుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారన్నారు. అరాచకాలు ఆపకపోతే ఎంతటి పోరటానికైన సిద్ధం అని ప్లాట్ల సాధన సమితి, గ్రామ ప్రజల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేళ్ళ సాయికుమార్ ముదిరాజ్, మేదరి తిరుపతయ్య, ఎర్ర సైదులు, ఎర్ర గణేష్, బొర్రా లక్ష్మణ్, బొర్రా రాములు, ఎర్ర యాదయ్య, ఎర్ర కనకయ్య, బొర్రా చంద్రయ్య ఎర్ర అంజయ్య, ఎర్ర వెంకటయ్య, మేదరి తిరుపతమ్మ, సొప్పరి వెంకటయ్య, మేళ్ళ లక్ష్మయ్య మేదరి లక్ష్మమ్మ, మీసాల నాగరాజు, ఎర్ర లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళికామాత బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని స్వయంభు కాళికామాత ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంబయ్య, జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్, రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, కేతపల్లి పిఏసిఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు గాజుల సుకన్య, పోతుల సునీత, దేవాలయ అధ్యక్షులు ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, ప్రతినిధులు కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, గోగి కార్ పరమేష్, అప్పం సతీష్, పగిళ్ల వెంకన్న, మేకల దేవయ్య, లగిశెట్టి సత్యనారాయణ, సిహెచ్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కోదాడరూరల్ :సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరింపజేయాలని జిల్లా టీపీఎస్సీపీఎస్ ఈయూ ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలోని క్రీడా ప్రాంగణంలో సీపఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరింప చేయాలన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18న కోదాడలో జరిగే ఓపిఎస్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రధ యాత్ర గోడపత్రికలను ఆవిష్కరించి క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. క్రికెట్ మ్యాచ్ లో విజేతలకు మేమంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్సీపీఎస్ ఈయూ డివిజన్ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు, పి.అంకులయ్య, కే.కరుణాకర్, ఎస్కే. షఫీ, ఎస్కేసిద్ధిక్, జబ్బార్, శ్రీనునాయక్, సురేష్, శ్రీనివాస్, జానకిరామ్, దర్గయ్య, శ్రీకాంత్, అంకిరెడ్డి,ఆంజనేయులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ ఎస్ఐగా నర్సింగ్‌వెంకన్నగౌడ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ ఎస్ఐగా నర్సింగ్ వెంకన్నగౌడ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ ఎస్ఐగా పని చేస్తున్న బత్తిని శ్రీకాంత్‌గౌడ్ బదిలీపై కేతేపల్లికి బదిలీ అవగా చివ్వెంల ఎస్ఐ-2 గా విధులు నిర్వహిస్తున్న పసుపులేటి మధు నాయుడు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటి వరకు వెంకన్నగౌడ్ మద్దిరాల ఎస్ఐగా కొనసాగారు. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వేములూరి ప్రాజెక్టు ఎడమ కాల్వకు నీరువిడుదల

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యతవాకిల్ల వేములూరి ప్రాజెక్ట్ ఎడమ కాలువకు ఆదివారం నీరువిడుదల చేశారు. కాల్వకింద రైతులు నారుమల్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన అధికారులు నీరువిడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీ నర్సింహారాజు, రైతులు, జాల సైదులు యాదవ్, మొగిలి వెంకటేశ్వర్లు యాదవ్, మచ్చ వెంకటేశ్వర్లు యాదవ్, ఎల్లావుల నాగయ్య యాదవ్, లింగరాజు యాదవ్, బొమ్మకంటి బాలనాగయ్య, గొట్టం పెద్ద సైదులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుండి కింద పడి గీత కార్మికుడి మృతి

నవతెలంగాణ-నాగారం

తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే పసునూరు గ్రామానికి చెందిన చిత్తలూరి వెంకన్న (50) వృత్తిలో భాగంగా రోజువారీగా పసునూరు గ్రామ శివారులో మామిడి బాబు వ్యవసాయ క్షేత్రంలో తాటి చెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒకరు కుమారుడు ఉన్నారు.

నాగారం సీఐగా శివశంకర్

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా కే.శివ శంకర్ ఆదివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన వంతు బాధ్యతలుగా నెరవేరుస్తానని తెలిపారు.





సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీఎం రిలీఫ్ ఫండ్ అనారోగ్యంతో ఉన్న పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్, పాలకీడు, గరిడేపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలకు చెందిన వివిధ లబ్దిదారులకు 10 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ వలన ఎన్నో కుటుంబాలు బాగుపడి ఆరోగ్యంతో సంతోషంగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల లబ్దిదారులు పాల్గొన్నారు.

ఉద్యమనేతకు కన్నీటి నివాళులర్పించిన మంత్రి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత పగడాల కృష్ణారెడ్డి అకాల మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల కింద యాక్సిడెంట్‌కు గురై తీవ్రంగా గాయపడిన కృష్ణారెడ్డిని బతికించడానికి మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన ప్రయత్నం వృథా అయ్యింది.తలకు బలమైన గాయం అవడంతో చికిత్స పొందుతూ కృష్ణారెడ్డి కన్నుమూశారు.ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని మంత్రి కంటతడి పెట్టారు. యాక్సిడెంట్ అయిన సమయంలో విషయం తెలుసుకున్న మంత్రి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స కోసం దగ్గరుండి మరి హైదరాబాద్‌కు తరలించే ప్రక్రియలు స్వయంగా చూసుకున్నారు.కృష్ణారెడ్డి లేడనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. తెలంగాణ ఉద్యమంలో తన వెంట నడిచిన కృష్ణారెడ్డి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సహచర శాసన సభ్యులు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నేతలతో కలిసి కృష్ణారెడ్డి పార్థీవదేహానికి కన్నీటి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢసానుభూతి తెలిపారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, నల్గొండ శాసనసభ్యులు భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్‌రావు, రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట నారాయణగౌడ్,బీఆర్ఎస్ జిల్లా,మండలనాయకులు పాల్గొన్నారు.



రవికుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలో కొంతకాలంగా రిపోర్టర్‌గా కొనసాగుతున్న పాలకురి రవి కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో స్థానిక రిపోర్టర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్‌లు చెరుకుపల్లి నాగేశ్వరరావు, కొలిపాక వంశీకృష్ణ, కీర్తి యల మంచయ్య, సొంటి ఆంజనేయులు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపొద్దు

నవతెలంగాణ-మోతె

ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను ఆపొద్దని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారంతో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె నాల్గో రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా వంటావార్పు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.గ్రామాల్లో వీధులను పరిశుభ్రంగా చేస్తూ గ్రామాల కు చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆటలాడటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు జీవో 60 ప్రకారం పెంచిన జీతాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు మల్టీ పర్పస్ విధానంతో సిబ్బంది పనులు చేయలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సమ్మెకు దిగిరాకపోతే ప్రజలు పాలకవర్గాన్ని ప్రతిఘటిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటగోపి,సీఐటీయూ మండలకన్వీనర్ కాంపాటి శ్రీను ,గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర,ఉపాధ్యక్షులు టి.హక్కులయ్య, ఎల్లయ్య, ఉపేందర్, తిరుపతయ్య, జీపీ కార్మికులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

చివ్వెంల :గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మెలో పాల్గొని మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికుల కృష్ణ, రాంబాబు, శంకర్, సాగర్,బిక్షం, పూలమ్మ, మంగ్యా, మురళి, రవి, రాణి, నర్సింహారావు, ఈదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆదివారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామంలో కార్మికులు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రత పాటించడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైందని హుస్సేన్ తెలిపారు. నాలుగవ రోజు జరుగుతున్న సమ్మెలో భాగంగా కార్మికుల ఐక్యత ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కొప్పుల వీరారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది రెడ్డపంగు సైదులు, నూకల రామిరెడ్డి, యాసారపు పున్నయ్య, చలికంటి శ్రీను, పొట్టేపొంగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి :మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె



మోతెలో...

ఆదివారంతో నాలుగవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఇంటి రవి, మైసయ్య మోతిలాల్, గురువారెడ్డి, దేవదానం, రహీం, గంజి శీను, సంతోష్, సైదా, గురవయ్య, పెద్ద యేసు, అంజయ్య, దాసు, బుడిగ వెంకటేశ్వర్లు, కొండలు,వీరస్వామి, ధరావత్ సైదా తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం 4 వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు షేక్ ధస్తగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. చాలీచాలని జీతాలతో జీవితం కుటుంబాన్ని వెల్లదిస్తున్నామని, ఉద్యోగాలు పర్మినెట్ చేయాలని అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి గ్రామ పంచాయతీ కార్మికులు తీసుకుని వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బొల్లం మాట్లాడుతూ అడగని అమ్మయినా అన్నం పెట్టదని మొదటగా విషయాన్ని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు. కచ్చితంగా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, గ్రామపంచాయతీ కార్మికులు, నాయకులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, మండలం అధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు, నరేష్, చందు, శీను, బాబు, నాగరాజు, లాజరు ,సైదులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో....

గ్రామీణక్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే





నవతెలంగాణ-తుంగతుర్తి

మారుముల గ్రామీణ ప్రాంతాల పేద క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించిన తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆర్థికసహకారం అందజేసి రాష్ట్ర,జాతీయస్థాయిలో రాణించడానికి ప్రోత్సహిస్తున్నారు.ఈ మేరకు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం,వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల చందు,భాషబోయిన ప్రవీణ్ లు ఇబ్రహీంపట్నంలోని ఫిట్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి విజయం సాధించడంతో ఈనెల 28, 29, 30 మధ్యప్రదేశ్ లో జరిగే నేషనల్ మీట్‌కు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎలాంటి సౌకర్యాలు లేకున్న క్రీడల్లో రాణిస్తున్నప్పటికీ ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న క్రీడలకు వెళ్లడానికి ఆర్థిక వనరులు లేక ఇబ్బంది పడుతున్న మాకు పెద్ద మనస్సుతో ఆర్థికసాయం అందజేసి ప్రోత్సహించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామం నుండి ఇరువురు జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఆ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కార్యదర్శి పోతురాజు సురేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.భారీ కాన్వాయ్‌తో మండలకేంద్రానికి చేరుకున్న వాణి శ్రీకాంత్ రాజ్ ముందుగా తెలంగాణ తల్లి,అంబేద్కర్ , బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలదండ వేసిననంతరం కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో మండల కమిటీ అధ్యక్షులు అంబటిరాములు, కటకంవెంకన్న, చీకటి నాగరాజు, కూరపాటి వెంకటేష్ నేత,పోలేపాక అంజయ్య, మండల యూత్ అధ్యక్షులు కొమ్ము జయరాజు, మండల కమిటీ సభ్యులు పాలగాని నాగరాజు, అంబటి ప్రసన్న, వెంకన్న, సాబిన్‌కార్, రాకేష్, కటకం సతీష్, సాగర్,రమేష్, శ్రీను, మోర మహేష్,బింగి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి:తిరుమలగిరి మండలకేంద్రంలోని పూలే చౌరస్తాలో ఆదివారం ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, సామ ఆంజనేయులు, విజయ్ తదితర సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణీశ్రీకాంత్‌రాజ్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా హాజరైన ఫౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేసి, భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన సైదులు, ఈదురు వీర పాపయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, కరుణకుమార్, కొమ్ము విజయ్ కుమార్, శతకోటి వెంకన్న,తిరుమలేష్,నరహరి, వజ్జె చిన్న వీరయ్య ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..



తిరుమలగిరిలో...

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్లలో విద్యనభ్యసించిన పదవ తరగతి 1989-1990 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 6 నుంచి 10 వరకు ఇదే పాఠశాలలో చదివి పిమ్మట పైచదువులు,తదుపరి జీవన యానంలో వేరువేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారు పాఠశాలకు తమ తమ కుటుంబాలతో విచ్చేశారు.చిన్ననాటి తమ తరగతులను, తమస్నేహాలను గుర్తు చేసుకున్నారు.ఆనందోత్సాహాలతో గడిపారు.అలనాటి తమ గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఆనాటి ఉపాధ్యాయులు గుంటి జానకిరామయ్య, చింతోజుసుబ్రహ్మణ్యం,వల్లాల అచ్చయ్య,పరంధాం, తండు యాదయ్య,మాతంగి సోములు,అంబటి శ్రీనివాస్, ఆనాటి పాఠశాల విద్యార్థులు తురక వెంకటేశ్వర్లు, అరవిందచారి,ఉడత వెంకట్, వెంకటరత్నం, చిదురాళ్ళ భాస్కర్,టి.రాము, సీహెచ్.వెంకటరెడ్డి, సాధం శ్రీను, రామకృష్ణారెడ్డి, పంగ గుర్వయ్య రంగమ్మ వసంత, భాగ్యమ్మ,శోభ,నాగలక్ష్మి నారాయణమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



యువతకు స్ఫూర్తినిస్తున్న జీజేఆర్ కప్ క్రీడలు

నవతెలంగాణ-సూర్యాపేట

జీజేఆర్ కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాలు యువతలో స్ఫూర్తిని నింపుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం స్థానిక తొమ్మిదవ వార్డులో మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి జీజేఆర్ కప్ పట్టణ స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ స్థాయిలో మరుగున పడిన క్రీడాకారుల్లోని ప్రతిభను వెలిగే తీసేందుకే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పట్టణ, గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమలోని ప్రతిభను పదునుపరుచుకునేందుకు ఈ క్రీడోత్సవాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పట్టణంలోని ఆయా వార్డులలో నిర్వహించే జీజేఆర్ కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వేమన్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ ఆడారు.ఆటకు వచ్చిన వారందరిలో ఉత్సాహాన్ని నింపారు.ఆయనకు మహిళలు కోలాటం ఆడుతూ ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు గుండగాని నాగభూషణం,యూత్ అధ్యక్షుడు మచ్చరాము,ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బొడ్డు దుర్గయ్య, బీఆర్ఎస్ నాయకులు, వార్డు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, పీటీ టీచర్లు, వార్డు ఇన్‌చార్జిలు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనాలు అందజేయాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీస వేతనాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వైద్యశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా కాలంలో ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించిన శానిటేషన్ సిబ్బంది అరకొర వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ .18000 లు ఇవ్వాలని కోరారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతోపాటు ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు అందజేయాలని అన్నారు .అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బత్తిని నాగయ్య, కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు నరసయ్య, సహాయ కార్యదర్శిగా మేకల శ్రీను, కోశాధికారి సుమన్, కమిటీ సభ్యులుగా కోటి ,నాగరాజు, రాములమ్మ, పద్మ, ఎస్‌కే. ఖైరున్ బేగం, గోవిందమ్మ, సునీత, నవీన్, నాగరాజు, కొంపటి శ్రీను, రమణ, పద్మ, రమా, గోదావరి, శ్రీలక్ష్మి, ఉష, భద్రమ్మ, యశోద, విజయలక్ష్మి, రోజా, వీర కుమారి, సత్యానందం, భగవాన్, వెంకన్న ,వెంకటేశ్వర్లు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10,11,12వ తేదీల్లో జరుగుతున్న నిరవధిక టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు.కనీసవేతనాలను పొందకుండా సామాజిక బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేదపిల్లల కోసం నిరంతరం ఎంతో ఓర్పుతో,తక్కువ పారితోషికంతో పని చేస్తున్న మహిళాఏజెన్సీల పట్ల ప్రభుత్వం అంటిముట్టనట్టుగా ఉందని విమర్శించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించిన రూ.3 వేలు కూడా అందని పరిస్థితి ఉందన్నారు.నెలనెలా బిల్లులు రాక అప్పులు చేసి పిల్లలకు భోజనాలు పెడుతున్నారని పేర్కొన్నారు. ఏ పని చేసుకోకుండా ప్రభుత్వం నుంచి ఎలాంటి వేతనాలు లేక తాము పస్తులు ఉండి పిల్లల కడుపు నింపే మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలివ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్నీ పట్టణ, మండలాల్లో కార్మికులు 10,11,12వ తేదీల్లో టోకెన్ సమ్మె చేస్తున్నారని 10,11వ తేదీల్లో స్థానికంగా నిరసన ప్రదర్శనలు చేసి 12 తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ప్రతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకే కాకుండా నియోజకవర్గంలోని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ నిలుస్తున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఇటీవల మండలకేంద్రానికి చెందిన పోడేటి నాగరాజు మరణించడంతో ఆ కుటుంబ పరిస్థితిని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన వెంటనే రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ మేరకు స్థానిక నాయకులు మృతుని కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్, వార్డు సభ్యులు కటకం సూరయ్య, నాయకులు బత్తుల జలంధర్, అండెం మహేష్, ఆకారపుభాస్కర్, తన్నీరునారాయణ,బొజ్జయాదగిరి, బొజ్జ సాయికిరణ్, మల్లెపాకసుమన్,మల్లెపాక వెంకన్న, చర్లపల్లిరాములు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామఅధ్యక్షునిగా నరేశ్

అర్వపల్లి : మండలపరిధిలోని రామన్నగూడెం గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అక్కెనపల్లి నరేష్‌ను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందాచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్,కాంగ్రెస్ మండఅధ్యక్షులు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ నరేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి నవీన్, కాలసాని మహేష్,నల్ల మహేష్, శ్రావణ్, సతీష్, వంశీ, రవి పాల్గొన్నారు.

మృతిరాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీలోని భరత్‌నగర్‌కాలనీకి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కటకంరవి తల్లి, కటకం ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.కాగా ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు .ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్. మాజీ సర్పంచ్ దాసి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనగృహం కానుకగా అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పులిగిల్ల గ్రామంలో మతిస్థిమితం లేని రాచమల్ల పద్మకు ఉండడానికి ఇండ్లు లేక బతుకే భారంగా వెల్లదీస్తుండడంతో స్పందించిన కొందరు గ్రామ యువత సహాయంతో దాతలు ముందుకు వచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందించడంతో ఆమెకు ఒక రేకుల ఇంటిని నిర్మించారు. పులిగిల్ల గ్రామ యువత ఆధ్వర్యంలో ఆమెకు అందించారు.దీంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.కొత్తఇంటిని అందించడమే కాకుండా ఒక నెల రోజులకు సరిపడా కిరాణా సామగ్రిని అందించారు.దాతలు ఇచ్చిన సహకారంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్న ఆలేటి మహేష్, నక్కల నరేందర్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి ఎల్లయ్య, కారోబార్ పైళ్ళ గణపతిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ వెంకటేశం, బీఆర్‌ఎస్ మండల నాయకులు కొలన్‌రాంరెడ్డి, వడ్డేమాన్ ఎల్లయ్య, రాచమల్ల స్వామి, కళ్లెం జంగారెడ్డి, వేముల శేఖర్, నక్కల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మోటకొండూర్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారంతో నాల్గో రోజుకు చేరుకుంది.సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లాంల సంజీవరెడ్డి మద్దతుతెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొల్లూరు ఆంజనేయులు, గోసంగి పరమేష్, వంగపల్లి మహేందర్,బుగ్గ శ్రీశైలం, మాజీ సర్పంచ్ తండ రంగయ్య,సుబ్రహ్మణ్యం, రేగుశ్రీను, బాలవెంకటయ్య, గంధముల జహంగీర్, విఠల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బుగ్గ శ్రీను, బోగారం వీరస్వామి,గంధముల నర్సింహ, కందులసుదర్శన్, గంగమల్ల రాములు, నర్సింహ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్: జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.సమ్మెకు సీఐటీయూ మండలకన్వీనర్ గాడి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యదమ్మ, నాయకులు పాశంబాలయ్య, మందయాదగిరి, కార్యదర్శి సిల్వర్ రమేష్, బానోతు గోవింద్, తిక్క యాదగిరి,బోమనోల్ల పోచయ్య, పొట్ట నరసమ్మ పొట్ట రవి పబ్బతి అండాలు, భానోతు చంద్రాభాను, బాను తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట: గ్రామపంచాయతీలో పనిచేసే కారోబార్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బందెల భిక్షం, నకిరేకంటి రాము కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న సమ్మె 4 రోజుకు చేరింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల నాయకులు శుభకోటి శ్రీనివాస్‌చారి, జింక లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగా సైదులు, ఎండి బాబు,పాలెం స్వామి, తుంగ యాదగిరి, మెండే లావణ్య, కోయగూరి ఆంజనేయులు, ముత్యాల సాయిలు, బొడ్డు రమేష్, అంబేద్కర్, కాడే యాదమ్మ, మంచాల రేణుక, కడారి భాగ్య, ఉక్కుర్తి లక్ష్మమ్మ నల్ల సుగుణమ్మ, బూడిది మారయ్య, బాచుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్:కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల వారికి అన్యాయం జరిగిందని, కేసీఆర్ రాజరికపు పాలనను కొనసాగిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీర్ల ఐలయ్య మండిపడ్డారు.ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె నాల్గోరోజుకు



చేరుకుంది.ఆయన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, న్యాయబద్ధంగా పంచాయతీ కార్మికులకు గౌరవ వేతనం రూ.19500 ఇవ్వాలని కోరారు.బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు వేతనాలివ్వకుండా వారిని అణిగి తొక్కే విధంగా ప్రభుత్వ చేస్తుందని మండిపడ్డారు.ఉదయం లేచి నుంచి సాయంత్రం దాకా గ్రామంలో ఉండే సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాడే వారు గ్రామపంచాయతీ కార్మికులేన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు కోన్రాజు వెంకటేశ్వరరాజు, టౌన్ అధ్యక్షుడు ఏజాస్, మండల యూత్ అధ్యక్షుడు లోకేష్, మాజీ సర్పంచులు జూకంటి పౌలు, కూల నర్సింహులు, జేఏసీ మండల కన్వీనర్ గ్యాదపాక రమేష్, నాయకులు ఉట్కూరు సురేష్,సాగర్‌రెడ్డి, జైనుద్దీన్,ఉప్పలయ్య,కిష్టయ్య,సతీష్ ,శ్రీకాంత్, భాస్కర్,దశరథ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీవీయూవీ వ్యవస్థాపక అధ్యక్షులు బాల్యంల సైదులు అన్నారు.మండలకేంద్రంలో నాలుగవ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు ఇస్తూ సంఘీభావం తెలిపారు.అనంతరం వారికి రూ.5 వేల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో తుప్పతి బీరప్ప, మేకలపవన్, నాగలపల్లి లక్ష్మణ్, బాలెంల జీవన్, గ్రామపంచాయతీ సంఘం మండలఅధ్యక్షులు బాలెంలమల్లయ్య, ఉపాధ్యక్షులు బోనాల శివ, గంగమ్మ, మందుల మల్లేష్, కార్యదర్శి లింగాల సోమన్న , జనరల్ సెక్రెటరీ నాగులపల్లి బీరప్ప, అంజయ్య, పనుమటి సోమయ్య, , స్వామి,



అయోధ్య , నరసింహ, అవిలయ్య, కృష్ణ, సంతు, విక్రమ్, మారెమ్మ, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : గ్రామపంచాయతీ కార్మికులకు కనీసం వేతనం అమలు చేయాలని రాష్ట్ర నాయకులు గణపతి రెడ్డి అన్నారు.జీపీ కార్మికుల సమ్మెశిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులతో ఆటలాడుకుంటున్న ఈ ప్రభుత్వం గ్రామాల్లో అనునిత్యం విధులు అన్ని శుభ్రం చేసి పలు విధాలుగా చాకిరి చేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే కార్మిక సంఘాలు నాయకులతో చర్చలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం, రాష్ట్ర అధ్యక్షులు పొట్టయాదయ్య, యాదగిరి, లక్ష్మీకాంత్, జయమ్మ, అండాలు, బాలమణి, సాయిలు, పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ప్రజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌క పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్‌పేట,సాయిగూడెంలలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌క్యాన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పుతోనే దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు సమావేశానికి అధ్యక్షత వహించారు.నాకు ఏ పదవి ఉన్నా లేకపోయినా మీ క్షేమమే కర్తవ్యంగా ముందుకు సాగుతూ ఎవరు ఈ ఆపదలో ఉన్నా..ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఆదుకోవడమే కర్తవ్యంగా భావిస్తున్నట్టు తెలిపారు.కానీ కొందరు ఓర్వలేక తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి శాసనసభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ల సిద్దులు, సత్తయ్య, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ సంగి మైసయ్య, అజయ్, లోకేష్, జైన్, సింగల్‌విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, వల్లపు ఉప్పలయ్య,జహంగీర్,రమేశ్,వినయ్,మధు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్:మండలంలోని మంతపురి,శర్బనాపురం గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య 750 మందికి 20 లీటర్ల వాటర్ క్యాన్లను ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తూ సేవకుడిగా మీ ముందంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మవెంకటస్వామి,మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గనరేష్,చంద్రశేఖర్, నాయకులు కర్రెఅజయ్, సిరిగిరిసారయ్య, సైదాపురంసురేష్,సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలం గాణ ఉద్యమకారి, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలప్రజలు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలేశారు.కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు.అభిమానులు వారికి గజమాల వేసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలో పార్టీలకతీతంగా పలువురు పాల్గొనగా ఆరాధ్య పౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-చౌటుప్పల్



పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చిరందాసు ధనుంజయ, కార్యవర్గ సభ్యులకు అభినందన సభ ఆ సంఘం మండల అధ్యక్షులు గోశిక స్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ సభకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ ఆధ్వర్యంలో ధనుంజయతో పాటు కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.పద్మశాలీలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.రామ శ్రీనివాసు మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితంగా ఉండాలన్నారు. జిల్లాలో పదివేల సభ్యత్వాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మెన్ చిట్టిప్రోలు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగభూషణం, తడక రమేష్, రాపోలు వీరమోహన్, సిద్దుల పద్మ, బోట్లసంపత్, అందే జ్యోతి, కర్నాటి అంజమ్మ, అంకం మురళి, కటకం వెంకటేశం, బాల్ లింగం, రవీందర్ పాల్గొన్నారు.

భువనగిరి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.పట్టణంలో ఎలాంటి సమస్య లేకుండా పనులు నిర్వహించాలన్నారు.నాణ్యత పై రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


బీఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్‌ఎస్ దిశగా పయనించడం ఒక మంచి పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మున్సిపల్ చైర్మెన్ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కృష్ణయ్య,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్,పట్టణ ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పెంటనర్సింహ, ఇట్టబోయిన గోపాల్,తుమ్మలపాండు, సుభాష్, నాకోటినాగు, శివకుమార్,యూత్ అధ్యక్షులు పెంట నితీష్ యూత్ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాలు

- దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చౌటుప్పల్

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలపరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమెత్తుకొని డప్పుచప్పుళ్లతో, శివసత్తుల విన్యాసాలతో ఘనంగా నిర్వహించారు. నైవేద్యాన్ని దేవతామూర్తులకు సమర్పించారు.ఆందోల్ మైసమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం దేవాలయకమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు.అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, అభివృద్ధికమిటీ చైర్మెన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెల్పర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్,



ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, అభివృద్ధికమిటీ సభ్యులు మల్కాజిగిరి బాబు, అత్తాపురం ప్రతాప్‌రెడ్డి, ముదిగొండ శంకరయ్య, సుంకరి రమేశ్, కొక్కు నవీన్‌కుమార్, పిల్లి ఎర్రయ్య, బండారు పొన్నయ్య, కొయ్యడ శ్రీధర్‌గౌడ్, ఈడ్దుల మహేందర్, పెరుమాళ్ల రాజు, చిట్టెంపల్లి చంద్రశేఖర్, బొర్ర జంగారెడ్డి, బొంతపట్ల మైసమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరడం అవాస్తవం

ఆలేరురూరల్ :మండలంలోని గొలనుకొండ గ్రామం నుండి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్టు వచ్చిన ప్రకటనలు అవాస్తవమని ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బందారపు మధు అన్నారు.ఆదివారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.బీఆర్‌ఎస్‌లో ఉంటూ మళ్లీ పార్టీ కండువాలు వేసుకొని కాంగ్రెస్‌లో నుండి పోయామని ప్రచారం చేయడం సరికాదని ప్రశ్నించారు.ఆలేరు నియోజకవర్గంలో తన సొంత నిధులతో ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న గొప్ప వ్యక్తి ఐలన్న అని విన్నవించారు.బీఆర్‌ఎస్‌లో చేరుతున్న అవాస్తవాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి,యూత్ అధ్యక్షులు బలవంతుల అశోక్, సీనియర్ నాయకులు నాగరాజురెడ్డి,వేణు, ఉప్పలయ్య, తండ మధు తదితరులు పాల్గొన్నారు.

రాచకొండను అభివృద్ధిపరచాలి

- సీపీని కోరిన మాజీ సర్పంచ్ సాగర్



సంస్థాన్‌నారాయణపురం:పోలీసు శాఖ నిధులతో రాచకొండ ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తండాలను అన్ని విధాలుగా అభివృద్ధిపర్చాలని రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రోక్ సాగర్ రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్‌చాహ్వాన్‌ను కోరారు.ఇటీవల రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చాహ్వాన్ భువనగిరికి వచ్చిన సందర్భంగా డీసీపీ రాజేష్ చంద్ర సమక్షంలో రాచకొండ మాజీ సర్పంచ్ కాట్రాత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.గత కమిషనర్ మహేష్ భగవత్ రాచకొండ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన తండాలను అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. దత్తత గ్రామాలను పోలీసు శాఖ నిధులతో అభివృద్ధి చేయాలని, గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ,సేవా కార్యక్రమాలు చేపట్టాలని సాగర్ కోరారు. స్పందించిన సీపీ గత సీపీ తీసుకున్న దత్తత గ్రామాలను యథావిధిగా తాను దత్తత తీసుకొని శాఖాపరంగా వచ్చే అభివృద్ధి నిధులతోనే కాకుండా దాతల సహకారంతో పలు సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.



బాల్‌బ్యాడ్మింటన్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఆదివారం బాల్ బ్యాడ్మింటన్ కిట్లను యువకులకు, గ్రామ ప్రజలకు నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో ముందు ఉండాలని క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌తోనే పల్లెలకు కొత్తశోభ

ఆలేరురూరల్ : సీఎం కేసీఆర్‌తోనే పల్లెలకు కొత్త శోభ సంతరించుకున్నాయని ఉపసర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కంతిమహేందర్ అన్నారు.ఆదివారం మండలంలోని శారాజీపేట గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రజలకు అనేక వసతులు సీఎం కేసీఆర్ ముందుండి కల్పిస్తున్నారన్నారు.బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కుట్రలకు పాల్పడి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలబడాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవతోనే గ్రామంలో డంపింగ్‌యార్డ్, పల్లెప్రకృతివనం, వైకుంఠదామం, రైతువేదిక నిర్మాణాలు చేపట్టారన్నారు. ఇలాంటి నాయకున్ని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నర్సయ్య, జిల్లా నాయకులు మోరిగాడిఅశోక్,వార్డు సభ్యులు వసుపులసురేష్ ,ఎల్లయ్య,బాబు,రమేశ్, లక్ష్మణ్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



శివయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఆలేరురూరల్: మండలంలోని పటేల్‌గూడెం గ్రామానికి చెందిన మామిడాల శివయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్కా శ్రీనివాస్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.వార్డు సభ్యులు గ్యార సురేష్ 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంటిక మధు, ప్రధాన కార్యదర్శి ఐలయ్య,బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు బండజహంగీర్, యూత్ అధ్యక్షులు నిడిగొండ ప్రవీణ్ ,బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు గణేష్,నాయకులు రమేష్,కుమార్,లక్ష్మారెడ్డి,సంపత్,సిద్ధులు, నర్సిరెడ్డి, సంపత్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం కప్ప కాముడు

సంస్థాన్‌నారాయణపురం:వర్షాలు వెనక పట్టుకావడం, వేసిన పంటలు ఎండిపోతుండడంతో ఇకనైనా వర్షాలు విస్తారంగా కురవాలని ఆకాంక్షిస్తూ మండలంలోని రాజన్నబాయిగూడెం ఆదివారం బొడ్రాయి,గ్రామదేవతల విగ్రహాలకు ఆవు పేడ కొట్టి నీళ్లు పోశారు.ఎద్దులకాడికి కప్పను కట్టి బాలికల మెడ మీద పెట్టి నీళ్ళు పోస్తూ వర్షం కురవాలంటూ పాటలు పాడుతూ గ్రామంలో ఊరేగించారు.ఇలా చేస్తే వర్షం కురుస్తుందని,మా పూర్వీకులు ఇలా చేసేవారని మూఢవిశ్వాసంతో మహిళలు ఈ కార్యక్రమం చేపట్టారు.